# పిచ్చుక శాపం

సీతారామారావు మరొక్కమాటు దీర్ఘంగా ఆలోచించాడు, ఆలోచించడానికేం భయంలేదుగా అనుకొని. అదైనా మనస్సులో, రహస్యంగా, పదిలంగా ఆలోచిస్తున్నాడు. పైకి ఎవరితోనైనా చెప్పకుంటే నామోషీగాని తనలో ఆలోచించుకోడానికేం అని మనస్సుని సమాధానపరుచుకొన్నాడు. ఎంత ఆలోచించినా సుశీల విషయంలో ఆలోచన లొంకకొలిక్కి రావడంలేదు రామారావుకి. ఇంతకీ సుశీలవిషయంలో అత నింతలా ఆలోచించడానికి ఆమె, అతని ఊహాప్రేయసి అయినా కాదు. స్వయానా అతనిచేత తాళికట్టించుకొన్న భార్య.

ప్రశాంతంగా గడపవలసిన ఈ సాయంసమయంలో ఈ చిన్ని విషయంతో మనస్సుని బాధపెట్టుకుంటున్నానే అనిపించిందతనికి. "చిన్నవిషయమేమిటి, ఇది నాజీవిత సమస్య" అనుకున్నాడు కాసేపుండి. అసలామెలో ఆ వెకిలితనం మొదటినించీ,కనిపెడుతూనే వున్నాడు. మొదటిరోజుల్లో సర్దేసుకున్నా రానురాను దుర్భరమైపోయిం దతనికి, భార్య ప్రవర్తన. ఇతరుల్తో మాట్లాడుతున్నప్పుడు తన్ని గూర్చి అనేక విశేషణాలుపయోగించి భార్య పొగడ్డం అతనికి తెలియందికాదు. కాని ముఖాముఖీ మాట్లాడుతున్నప్పుడు మాత్రం తనే అన్నివిషయాల్లో మేధావి నన్నట్టు మాట్లాడేది. అతను ఎంత సీరియస్ గా వున్నా వేళాకోళంగా జమకట్టేది.

అసలు ఆ బుద్ధి వాళ్ళ కుటుంబంలోనే వుందిలే అనుకొన్నాడు సీతారామారావు. అతని మామగారు పోలీసు ఇనస్పెక్టరుచేసి రిటైరయ్యాడు రామారావు పెళ్ళినాటికి. ఉద్యోగం మానినా మాటల్లోనూ, చేష్టల్లోనూ కరుకుదనంమాత్రం పోలేదు. తక్కినవాళ్లనంతా కిందిచూపుగా చూసేవాడు.

పెళ్లిచూపులకి వెళ్లినప్పుడే రామారావుకి కాబోయే మామగారి వేషధారణ, మాటలతీరు, మూతికి రెండువైపులా చిన్నమొక్కజొన్న పొత్తుల్లాగ తెల్లగా నెరసిన మీసాలు చూసేటప్పటికి గౌరవంతో పాటు, కొద్దిగా భయంకూడా వంట్లో పేరుకోడం ప్రారంభించింది. సుశీలని చూసేటప్పటికి రామామారావుకి తత్క్షణం ముహూర్తం పెట్టించి, అప్పుడే పెళ్లి జేసుకుందామన్నంత ఆలోచన వచ్చిందనడంలో అతిశయోక్తిలేదు. కాసేపుండి బెదురుతూనే రామారావు మామగారికేసి ఓరగా చూశాడు. గాలికి కొద్దిగా చివరభాగాలు ఎగురుతూన్న కుడిమీసాన్ని ఎడంచేతి గోళ్లతో గీరుతూ సవిరిస్తూ, రెండో చేతితో తెల్లటి బొచ్చుకుక్కని నిమురుతూ, 'ఈ పిల్ల మా వంశంలో పిల్లోయ్, నువ్వు చూసింది మాపిల్ల మరేమిటనుకున్నావో, ఇలాటిది నీకు దొరుకుతుందా తపస్సుచేసినా?' అన్నట్టుగా చూశాడాయన. తీరా ఇతర విషయాల్లో కుదరక పెళ్లి చేసికోకపోతే "అంతసేపూ చూసి మా అమ్మాయిని చేసికోవూ?" అని నరికేస్తాడేమో నన్నంతభయం వేసింది రామారావుకి ఆయన్ని చూస్తుంటే. ఇలాటివాడితో ఎలాగరా వేగడం బాబూ అనుకున్నాడు. అయినా చేసుకునేది ఆయన్నికాదుగా, ఆయనెలావుంటే మనకేం అని సర్దేసుకున్నాడు. ఆయన కెంతసేపూ తన దర్జా, గొప్ప వొలకబోసుకుందామనే గాని, అలాచేస్తుండగా ఇతరులు తనమాటలవల్ల బాధపడుతున్నారేమో నని కూడ ఆలోచించడు.


పెళ్లిలో సీతారామారావు మంగళసూత్రం కడుతూంటే, ఆయన తమ్ముడితో "సూత్రం కూడా దర్జాగా కట్టలేడురా, మన అమ్మాయి చూడు ఎంత అందంగా వంచిందో మెడ"అని నవ్వుతూ మెల్లిగా అంటున్నాడు. సీతారామారావుకి చచ్చినంత పనయింది ఆమాటలు విన్న తర్వాత. పెళ్లినాలుగోనాడు ఉంగరం పానకంబిందెలో వేసి ఎవరు ముందు తీస్తారు వధూవరుల్లో అన్నప్పుడు, రామారావు చటుక్కున ఉంగరాన్ని పైకి తీసేశాడు. "పెళ్లాన్ని కాసేపు ఏడిపించడమేనా తెలియదేమిటోయ్ నీకు" అన్నాడు వెంటనే నవ్వుతూ సీతారామారావు మామగారు. పెళ్లాన్ని ఏడిపించడమనేది తాజమహల్ నిర్మాణం లాంటిది అని ధ్వనించేటట్టు. తలుపుదగ్గర పేర్లు చెప్పమన్నప్పుడు "మాపిల్లకంటే నువ్వే ఎక్కువ సిగ్గుపడుతున్నావేమిటోయ్" అన్నాడు కోర్టులో ముద్దాయిని క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తున్నట్టుగా మొహం పెట్టి, అప్పుడే బి.యల్ పాసయివచ్చిన సీతారామారావు పెద్ద బావమరిది హనుమంతరావు. అలక సమయంలో 'నీకేం కావాలో కోరుకోవోయ్' అన్నాడు సీతారామారావు మామగారు. సీతారామారావుకి "నాకేం వొద్దుబాబు, ఆ నీ మీసాలుమాత్రం తీయించేయి డబ్బునే నిచ్చుకుంటాను. లేకపోతే నాకు భయంగావుంది" అనాలనిపించినా తట్టుకొని "సైకిలు" అని నసిగాడు. ఆయన మీసాలు చాటునించి మెల్లిగా నవ్వి "సైకిలేమిటోయ్ మరీను, మోటారు సైకిలైనా ఆఖరికి అడగవలసింది" అని వెంటనే మోటారుసైకిలు తెప్పించి ఇచ్చాడు. సీతారామారావుకి మాత్రం చెప్పుచ్చుకొని కొట్టినట్టయింది మామగారు చేసినపని.

తరువాత ఆయన కొన్నాళ్లకి మోటారు సైకిలుమీద షికారు వెళ్తూ, సైకిలు బోల్తా కొట్టగా మరణించాడు.

సరిగా అదేవరసలోవుంది భార్య ప్రవర్తన సీతారామారావుకి. ప్రతీమాటకీ చిలిపిగా వేళాకోళం చెయ్యడం, తనకే అన్నీ తెలిసినట్టుగా వ్యవహరించడం. ఇదీ ఆమె వరస. ఓసారి పిక్చరుకెళ్దామంది సుశీల. సరే అన్నాడు రామారావు. ఎంతకీ తెములక ఊరికే పౌడరు, స్నో, లిప్‌స్టిక్ రాసుకుంటూ కూర్చుంది సుశీల.

"అబ్బ, ఏమిటే ఆలస్యం, బాగానే వున్నావులే. అసలు మీవల్లే బోలెడు డబ్బు విదేశాలకు పోతోంది, మీ స్నోలకీ, లిప్‌స్టిక్‌లకీను" అన్నాడు రామారావు భార్యతో.

"ఏం చెపుతారండీ మీరు. మీ నాన్నగారు పెట్టుకొనే తిరుమణానికి ఎంత డబ్బు ఎగుమతీ చేస్తున్నారో కాస్త



"చెప్పండి చూద్దాం" అంది సుశీల కిలకిలా నవ్వుతూ. తిట్టువేద్దామనుకున్న రామారావు పెళ్ళాం హేళనతో చిత్తయిపోయాడు

మరోమాటు ఏదో కథ రాస్తున్నాడు రామారావు మొదటివాక్యం, "అప్పుడే వానకురిసి వెలిసింది నేలంతా సుగంధం వెళ్ళ వాసవేస్తోంది" అని రాశాడు.

ఎలా చూసిందో కాని సుశీల, "ఏం రాతలండి అవి వాన కురిసి వెలిస్తే సుగంధం వెళ్ల వాసనేమిటి! ఏ అడివిలోనో పూలు, మొగలిడొంకలు అవీ దట్టంగా వున్నచోట వానకురిసి వెలిస్తే మంచి సువాసన వోస్తుందేమో! కాని మన యీ మునిసిపాలిటీ సైడుకాలువలున్న రోడ్డుమీద వర్షం కురిస్తే ఏం వాసనొస్తుందో తెలిసినవాళ్ళెవ్వరూ మీవర్ణనని ప్రశంసించలేరు" అంది తల్లో పాయతీసి జాజిపూలు తురుముకుంటూ.

ఓంప్రథమంలోనే భార్య అలా వేళాకోళంగా అడ్డుతగలగానే మహా చెడ్డ చిరాకెత్తింది రామారావుకు ఆ కథలోనే తరువాత, "ఆమె వదనం చంద్రబింబంలా వుంది" అని రాశాడు అది చదివి సుశీల "ఏమండీ, ఆమె ముక్కు మీద 'కంపాస్' పెట్టి గుండ్రటి సున్నా కొట్టారా బహుశ్ర ఆమె వదనాన్ని చంద్రబింబంలా సృష్టించడానికి అలా చేస్తేమాత్రం ఆమె మొహం పెద్ద తాటికాయలా వుంటుంది" అంది నవ్వుతూ

ఇలాటి హేళనలు మొదట్లో ఎలా వున్నా చివరకు "తొండ ముదిరి, ఊసరవిల్లి అయింది" అనుకున్నాడు రామారావు. నోరువిప్పి ఎలా చెప్తాడు? తన బాధ భార్యతో పోనీ ఎవరితోనైనా చెప్పుకునే పరిస్థితి కాదాయిరి ఆలోచనల్తో బరువెక్కిన హృదయంతో ఇంట్లోకొచ్చి "బాబ్జీ" అని నాల్గేళ్ళ కొడుకుని పిల్చాడు. పిల్లాడు నవ్వుతూవచ్చి చంకకెక్కాడు. ఇంతట్లో సుశీల వొచ్చి కాఫీయిచ్చి రామారావుకి, "అదేమిటండీ అలా ఎత్తుకున్నారు వాణ్ణి, కూజాబిందె చంకపెట్టుకున్నట్టు" అంది. ఇంటికొచ్చాను మొదలప్పుడే అనుకున్నాడు రామారావు కుర్చీలో కూర్చుని కాఫీ గుటకేస్తూ.

ఇంతలో, "అమ్మా, కళ్లు మండుతున్నాయే" అన్నాడు బాబ్జీ

"ఏమండీ, వీడి కళ్లుమంటలు తగ్గడంలేదు. మీ మందు మానండి బాబు వీడికి హోమియోపతీ అంటూ పంచదారమాత్రలు మీరు ఇస్తుంటే చల్లగా వాడు తింటున్నాడు. కళ్ళమంటలు తగ్గడంలేదు" అంది సుశీల రామారావుతో.

రామారావు హోమియోపతీ వైద్యం చేస్తాడు అది "హాబీ" అతనికి

కాసేపుండి సుశీల "పోనీలెండి మీరు మందు మార్చకపోతే మా అన్నయ్యకి ఉత్తరం రాస్తాను, వస్తాడు. నేను బాబ్జీ మావూరు పోతాం" అంది

"మరి నన్నేం చెయ్యమంటావ్?" అన్నాడు రామారావు

"వళ్ళుగలిగితే మీ పుట్టింటికి మీరూ వెళ్ళండి. లేకపోతే నరసమ్మ హోటల్లో రెండుపూటలా పెరుగుతోసహా 32 రూపాయిలు ఆఫీసువాళ్లూ రెండుపూటలు భోంచెయ్యండి" అంది సుశీల, విసురుగా నవ్వుతో కలిసిన కోపంతో

గాఢంగా నిట్టూర్చి సీతారామారావు కుర్చీలోనే కళ్లుమూశాడు

నాలుగురోజుల తర్వాత సుశీల అన్న హనుమంతరావు వచ్చి కూలీవానికి డబ్బిచ్చి, కోటు విప్పుకుంటూ, బాబ్జీకి మిఠాయి పొట్లం ఇచ్చి, ఇంట్లో రంగం చూసి ఆశ్చర్యపడ్డాడు

సీతారామారావు వస్తాదులా చిన్నపట్టుపంచ విరిచి తొడలోకి కట్టి, ఒక చేతిలో

# పిచ్చుక శాపం

అన్నంపళ్లెం, ఇంకో చేతిలో చారుగరిటె పుచ్చుకొని, చిరాగ్గా వెళ్ళాంతో "ఇంకొంచం వేయనా" అంటున్నాడు.

సుశీల నవ్వు ఆపుజేసికొని "ఎప్పుడొచ్చావన్నయ్యా; రా ఇంట్లోకి" అంది మూలగా జరిగి. హనుమంతరావు కాళ్లూ చేతులు కడుక్కొని, "ఇదేమిటోయ్ బావా, ఇలా తయారయ్యావ్, అజ్ఞాతవాసంలో భీముడిలా చేతిలో ఇనపగరిటె నీవూనూ" అన్నాడు మొహం రుమాలుతో తుడుచుకుంటూ.

"ఏముంది. మీ చెల్లెలు మూడు రోజులు 'కాజుయల్ లీవు' పెట్టింది" అన్నాడు పొద్దున కూర దింపుతూంటే కాలిన బొబ్బలు వూదుకొంటూ.

రామారావు అన్న మాటల్లో అర్థం సుశీల ఫిఫ్త్‌ఫారపు ఇంగ్లీషు తెలివితేటలకి అందినట్లుగా కొద్దిగా సిగ్గుతో వంచిన ఆమె తలే చెప్తోంది.

కాసేపుండి సుశీల "అదికాదన్నాయ్. మొన్నో మాటు అన్నం చిమిడిందని కేకలు మొదలెట్టారు. 'మీకేం, మీ కేమైనా అంటారు, వండేవాళ్లకి తెలుస్తుంది. వార్చే టైముకి బొబ్బి ఏడ్చాడు. మీరు వండండి తెలుస్తుంది పస' అని మాటవరసకన్నాను. దాంతో నాకేనా వంట రాదంటావ్ అని నేనిలా కూచున్నానో లేదో ఆఫీసుకి 'కాజుయల్ లీవు' పెట్టి పొయ్యిదగ్గిర కూర్చున్నారు. అక్కడికీ నేను 'మీ కలవాటు లేదు. ప్రతీసారీలాగే క్యారియర్ తెప్పించండి' అన్నా. ఆయన వింటేగా. ఇక ఏమి చెప్పను బాబూ మీ బావగారి వంట" అని విరగబడి నవ్వి "నిన్న బీరకాయకూర వండమంటే, నాతో చెప్పకుండా వంకాయి తరిగి గిన్నెలో వేశారుట. అది నాకు తెలీదు. 'ఏం వెయ్యమంటావ్ కూరలో' అని అడిగితే పిండి వెయ్యండి అన్నా; బీరకాయకూర కదా నీరు పోయి గట్టిపడుతుందని. ఇక చూసుకో అన్నయ్యా, ఆయనా వంకాయి కూరలో ఇంత పిండి పోసేశారేమో, అది ఆకారానికి పిడకలాగ తయారయింది. రుచి దాని తాలూకు రుచే వచ్చిందని వేరే చెప్పాలా. పోనీ అదలా వుంచు. పొయ్యి మండటం లేదని గొట్టంతో ఊదడం ప్రారంభించారు. ఎంతలా వూదారో కాని అన్నం పాకమయ్యి పోతే! విస్తట్లో వేస్తే అది పాకిపోతోంది గాని నిలిస్తేగా! మెట్టూరు డాము దగ్గిర వేసినంత ఆనకట్ట వేసినా ఆ ప్రవాహాం ఆగదు. ఇంక వడియాలు వేయించారు, అవి తిరగట్లో వేసినా నలగబడవు. ఇవాళ కూర


# మాట పట్టింపు

అది మెడికల్ కాలేజీ. అందులో మొదటి సంవత్సరం చదివే అమ్మాయిలందరిలోకీ ఒక అమ్మాయి ఎందుకో 'గర్భవతి' అన్న మాట అనటానికీ, వినటానికీ విపరీతంగా సిగ్గుపడటం మొదలు పెట్టింది. ఇది చూసి లెక్చరర్ చిరాకు పడ్డాడు.

"అది కాదమ్మా! ఆమాట అనటానికే అంత సిగ్గయితే ఎల్లా? మీ అమ్మ గర్భం ధరించింది, మీ అమ్మమ్మ గర్భం ధరించింది; మీ ముత్తవ్వ గర్భం ధరించింది. త్వరలో నీవూ గర్భవతివి కావచ్చు" అన్నాడు.

ఆ అమ్మాయి కళ్లనీళ్లు కారుస్తూ యింటికెళ్లి వాళ్ల నాన్నతో యీ లెక్చరర్ మీద పితూరీ చెప్పింది. ఆయన వుగ్రుడైపోయి టెలిఫోన్ రిసీవర్ ఎత్తి ఆ లెక్చరర్‌ని పిలిచి "మా అమ్మాయి గర్భవతి అవుతుందని అంటూ ఏమేమో పేలావట! రేపు పబ్లిక్‌గా క్లాసులో క్షమార్పణ వేడుకోకపోతే చూసుకో— నిన్నేం చేస్తానో" అని గాండ్రించి రిసీవర్ దభ్భున పెట్టేశాడు.

మర్నాడు క్లాసుకు వచ్చీ రావటంతోనే ఆ లెక్చరర్ పిల్లలందరికేసీ చూసి "నిన్నటి క్లాసులో ఆ అమ్మాయి రేపో మాపో గర్భవతి కావచ్చునన్నాను. కానీ - నిజం అది కాదు. ఆ అమ్మాయి అసలు ఎన్నటికీ గర్భవతి కానే కాదు-" అని వూరుకున్నాడు.

మోసపోకండి, పోగొట్టుకొనవద్దు!
ప్రతిది 3సం॥లు గ్యారంటి
మేలైన అసలు స్విస్ 9¾ చిన్నసైజు తగ్గింపుధరలలో కొనండి.
501 క్రోమ్ 15 జ్యూ. రు 32/-
502 వాటర్ & షాక్ ప్రూఫ్, ఆంటీ మాగ్నెటిక్ క్రోమ్ స్టెయిన్‌లెస్ స్టీల్ బ్యాక్ 15 జ్యూ. రు 45/-
పోస్టేజి రు 1/- అధనం
రెండు గడియారాలకు ఉచితం.
ఉచిత కేటలాగుకు వ్రాయండి
LEVER WATCH Co.
Post Box No. 2668. Calcutta-1.



కుష్ఠు ★ బొల్లి
[illegible] మేహామచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

పోపుకి నూనె గిన్నెలో వెయ్యకుండా మిరపకాయలు మాడ్చేశారు. అవి మాడిపోయి గొట్రు మొదలెట్టాయి. 'ఏం చెయ్యమంటావ్ గొట్రు వస్తోంది' అని ఆయన వంటింట్లోంచి కేకలు. 'గొట్రు వస్తే ఏం చేస్తారు. పిల్చండి రెంపేమైనా వుంటే పోతుంది' అన్నా. అంతకంటే ఏం చెప్పగలం యీ మూల కూచుని అలాంటివాళ్లకి. ఇదీ బావగారి వంటభాగోతం" అని మధ్య మధ్య అభినయాలు చేస్తూ చెప్పింది.

"సరే కాని. ఇంక నీ వంట కట్టిపెట్టవోయ్. హోటలునించి తెప్పించుకొందాం" అని హనుమంతరావు అన్నాడు.

ఎలా గయితేనేం ఆ రెండు రోజులు గడిపేశారు. మూడో రోజున భోంచేసి తమలపాకులు నముల్తూ హాల్లో కూర్చున్నారు.

"ఏమోయ్! పిల్లాడి కళ్లు జబ్బుగా వున్నాయిట. నువ్వేమో ఆ మాత్రలు ఇస్తున్నావుట మంటలు తగ్గడానికి. ఏదో మంచి మందు చూడాలి గాని ఆ మాత్ర లేమిటి. పోనీ మా వూరు తీసికెళ్ళి వైద్యం చేయిస్తా" అన్నాడు హనుమంతరావు అగ్గిపెట్టిమీద సిగరెట్టు తాటిస్తూ. తన మందు నలా తీసి పారేసేటప్పటికి తల కొట్టేసినట్టయింది రామారావుకి. ఇంతలో అగ్గిమీద గుగ్గిలం వేసినట్లు, "అలా నువ్వైనా చెప్పన్నయ్యా వింటారేమో" అంది భార్య. దీంతో రామారావుకి పట్టలేనంత కోపం వచ్చింది.

"ఏమిటోయ్ అలా అంటావు? మా అబ్బాయి మందు సంగతి నాకు తెలీదు? వాడి కళ్లు పోతాయంటే నాకో మాత్రం బాధ్యత లేదూ? పోనీ ఒక్క విషయం. నీ భార్య ఆస్తి విషయమై తగాదా వస్తే నువ్వు ప్లీడరువయి వుండి వకాల్తా ఇంకోళ్ళకిస్తావా? అలాగా మా అబ్బాయి కళ్ల విషయం నేను చూసుకోగలను" అన్నాడు రామారావు బావమరిదితో.

"ఇంకా నయం. నీ పెళ్ళాం ఆస్తిమీద దావా వేసినవాణ్ణి నాదగ్గరికి పంపించు. వాడికి పంచదారమాత్ర లిచ్చి రోగం కుదుస్తానన లేదు" అంది సుశీల ఎత్తిపొడుపుగా. ఇక రామారావుకి పట్టపగ్గాలు లేనంత కోపం వచ్చింది. తాడి ఎత్తున లేచాడు. "నీకెన్నో మాట్లు చెప్పాను సీరియస్‌గా వున్నప్పుడు వేళాకోళంగా మాటాడొద్దని. నే నెన్ని విధాల ప్రయత్నించినా నీవు మానలేదు" అని రామారావు పెళ్లాన్ని నానామాటలు అన్నాడు. అంతా విని సుశీల, "ఏమండీ సామ, దాన, భేద, దండోపాయాలున్నాయి గదా, ఏది ఉపయోగించారండీ నామీద, నా వేళాకోళం తగ్గడానికి" అంది.

"అమ్మాయి నువ్వూరుకో, అయినా అంత వెకిలితనం కూడదు సుశీ" అని హనుమంతరావు చెల్లెల్ని మందలించాడు.

ఆ సాయంత్రమే, "ఇక్కడే మంచి మందిప్పించవోయి" అని చెప్పి హనుమంతరావు వెళ్లిపోయాడు.

## 2

ఆర్నెల్లు గిఱ్ఱున తిరిగాయి. సుశీల వేళాకోళాలు తగ్గించినా మానలేదు. రామారావు అప్పుడే ఆఫీసునించి వచ్చి కాఫీ తాగి పేపరుచూస్తున్నాడు. సుశీలప్పుడే తెల్లటివాయిలుచీర నల్లటి జాకట్టుతో వొచ్చింది. "ఏమండీ..."అంది.

....................

"మిమ్మల్నేనండీ" అంది కాసే పుండి సుశీల.

"ఏం" అన్నాడు రామారావు పేపరు ముఖాని కడ్డుతీసి. "కొంచెం వేళాకోళం జాస్తిగాని నా పెళ్లానికేం ఐస్ క్రీమ్" అనుకున్నాడు మనస్సులో—

"మరి......" అంటూ నోటిలో చీర చెరగు నలుపుతూ వూరుకుంది.

"ఏమిటీ చెప్పు" అన్నాడు రామారావు వరాలిచ్చే దేముడి పోజులో. సుశీల బుగ్గలు కొద్దిగా ఎఱ్ఱపడి లేతగులాబీరంగు లెక్కాయి.

"ఇంక కాజువల్ లీవు లుండవ్" అంది కాలి బొటనవేల్తో నేల రాస్తూ.

GOVERNMENT OF MADRAS
మద్రాసు సర్కారు ఉత్పత్తి
సత్యమేవ జయతే

కేరళ
సాండల్‌వుడ్ సబ్బు
(పరిశుద్ధమైన తైలమునుండి తయారైనది)

దినమంతా తాజాగా
వుండుటకు

కేరళసోప్ ఇన్‌స్టిట్యూట్ కోజికోడ్.
డిపార్టుమెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు
మద్రాసు, వారి ఒక డివిజను.

Sistas- K S- 28

నమ్మకమైన నంజనగూడు కుటుంబ ఔషధములను వాడుడు.
నంజనగూడు పండ్లపొడి
తీపి. ఉప్పు ప్యాకెట్లు.
సకల దంతవ్యాధులను ఆపి, మాన్పు
ఎస్.డి.యల్. 61. నంజనగూడు పండ్లపొడి (డబ్బా)

శ్రీకర కస్తూరి మాత్రలు
పిల్లలకు. పెద్దలకు శ్రేష్ఠమైన సంజీవి.

కర్జన్
(గోరోజన మాత్రలు) పసిపాపలకు.

బాలక్స్
విరేచన మాత్రలు పెద్దలకు పిల్లలకు

జ్వరేగ్
సకల జ్వరములకు

కాలరెక్స్
అతిసారము.కాలరాకు

జినజిప్
జీర్ణవృద్ధికి. పిత్తశాంతికి

స్త్రీలకును, ఇతరులకును విశేష మందుల జాబితాలకు వ్రాయండి.

సోల్ ఏజెంట్లు, యునైటెడ్ కన్సర్న్, 54. బందరువీధి, మద్రాసు-1.
విజయవాడ బ్రాంచి: 16/46, నాగేశ్వరరావు పంతులురోడ్డు, సత్యనారాయణపురము
మా అపూర్వమైన ఔషధముల జాబితాలకు వ్రాయండి.

## నపుంసకతైలం

అంగ, నరములు బలహీనతచెంది చిన్నదైన తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 48 సం॥లు ప్రఖ్యాతిచెందిన గ్యారంటీమందు. 1 సీసా రూ 10/-. వి. పి. రూ 1-0-0.

## గర్భనిరోధిని

అనేక వేలమందిచె వాడబడి, నమ్మకంగా గుణంయిచ్చినదని నిర్ధారణ అయినమందు. సంతాన నిరోధమునకు ప్రభుత్వంవారుకూడా ప్రచారముచేయుచున్నారు. శరీరారోగ్యముకు ఏమాత్రం భంగంలేని 48 సంవత్సరముల ప్రఖ్యాతి గలమందు. స్త్రీలు ఇహిష్టు సమయములో సేవించిన యికమీదట గర్భమురాదు. 1 సీసా రు 10/-లు. వి. పి. ఖర్చు రు 1/- కావలసినవారు రు 1/- ముందుగా పంపేది.

డాక్టర్ రత్నం సన్సు మెడికల్ హాల్,
సులకపేటబిల్డింగ్సు. హైదరాబాదు (దక్కన్)

## ఉచితము! గ్యారంటీ!!

పాటియాలా వనమూలికలతో తయారు చేయబడిన ఔషధరాజము.

### కుష్ఠు, బొల్లి, సుఖరోగములకు

చికిత్స - ఉచితము

నేడే కేటలాగునకు వ్రాయండి!

—— వివరములకు ——

### అమృత ఫార్మశీ

పురాతన చర్మరోగ చికిత్సాలయము.
హెడ్డాఫీసు
మారుటేరు, P. O.
పశ్చిమ గోదావరి జిల్లా.

## దాంపత్య రహస్యము

తెలుగు భాష

ఇది ప్రాచీన అసలు కొక్కోక గ్రంథము, (ఫోటోలతో) 254 పుటలు పుస్తకం వెల రు. 2-0-0పోస్టుఖర్చులు ప్రత్యేకం. చంద్రభాను&కో, 27 బీటు(AP) జి. టి. మద్రాసు.

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో, రాజమండ్రి

# పిచ్చుక శాపం

రామారావుకి భార్య ఉద్దేశం అర్థమయింది.

"అమ్మ కొజాయల్ లీవు అంటే ఏం తమ్మా?" అన్నాడు బాబ్జీ కాసేపు కంగారు పడి చేతిలోవున్న చిలకముక్క వాడినోట్లో పెట్టింది సుశీల మాట మరిపిద్దామని. వాడు అది కాస్తా తొందరగా తినేసి ఇందాకటి ప్రశ్న రెట్టించాడు.

"అంటే నీకు తమ్ముడు పుడతాడురా" అన్నాడు రామారావు కొడుకుతో. ఆ చిన్నపిల్లాడికి ఏం అర్థంకాకపోయినా అంతా అర్థమయినట్టుగా నవ్వాడు.

"అమ్మా పిచికలు చూడవే" అని చూపించాడు బాబ్జీ. తలుపు అంచుపైన మొగపిచిక ఆడుపిచిక నోట్లో గింజలు పెట్తోంది. గూట్లో రెక్కలు రాని చిన్న పిచికపిల్ల కిచకిచమంటోంది. ఒక పెద్ద పిచిక వచ్చి గూట్లోని పిల్లనోట్లో ఆహారం పెట్టేంది. రామారావు చటున పిల్లాడ్ని ఎత్తుకొని ముద్దు పెట్టుకొన్నాడు.

"నీ గడ్డం గుచ్చుకొంటోంది అని వాడు కిందికి జారాడు.

కాసేపున్నాక సుశీల "మీరు ఉత్తరం రాయండి" అంది. దేని విషయమో రామారావుకి తెలుసు. "నువ్వు రాయి మీ అమ్మా వాళ్ళకి" అన్నాడు రామారావు.

"నాకు సిగ్గుబాబు" తలవంచి అందిసుశీల.

"మీ అమ్మకి రాయడానికి నీకు సిగ్గయితే, మా అమ్మకి రాయడానికి నాకూ సిగ్గ" అన్నాడు రామారావు. ఇద్దరూ నవ్వుకున్నారు.

ఇంతలో పెద్ద పిచికలు రెండూ ఎగిరి పోయాయి. గూటిలోని పిచికపిల్ల పైకి రాబోయి చేటుచాలక ఆ పైనించి నేల మీదపడి రక్తం గక్కుకుంది. ఆ రక్తపుగుడ్డు రక్తపుముద్దలో గిలగిల కొట్టుకొంటోంది. రామారావు దాన్ని తీద్దామని పోబోయాడు. సుశీల అతన్ని చెయ్యి పట్టుకొని ఆపి, "పోనివ్వదురూ వెధవపిచిక. ఉత్తరం రాయకపోతే మానారుకాని రాస్తే మాత్రం క్రితంసారిలారాయకండేం. 'బాబ్జీ' పుట్టేముందు వేవిళ్ళని రాయడానికి బదులు 'మీ అమ్మాయికి డోకులూ, విరోచనాలు పట్టుస్తున్నాయి, వెంటనే రావలసిందని మా అమ్మకి, రాశారుట. దాంతో ఆవిడ, ఏ 'కలరా' వచ్చిందోనని గుండెలు గోక్కుంటూ వచ్చింది" అంటూ కిలకిలానవ్వింది.

చిన్న పిచిక రక్తంలో పొర్లుతూ 'చకికిచ' మంటోంది. ఇంతలో ఎలా వొచ్చిందో పిల్లి ఒకటి వచ్చి గుటుక్కున కొనప్రాణంతోవున్న పిచికను నోట్లో వేసి కొని నమిలివేసింది. కళ్లు చెమర్చాయి రామారావు కది చూడగానే. ఇదేమీ చూడకుండానే సుశీల వేళాకోళం ఆడుతూనే వుంది రామారావుతో. "చూశావా నీ వేళాకోళంమూలాన్న నిండుప్రాణం బలి అయిపోయింది" అన్నాడు రామారావు అటు తిరిగి. పిచికను చప్పరిస్తున్న పిల్లిని చూడగానే సుశీలకి కళ్ళవెంబడి నీరు కారింది.

ఆ రాత్రంతా పెద్దపిచికలు నిద్రలేకుండా అరుస్తూనే వున్నయ్.

తరువాత పుట్టింటివాళ్లు సుశీలని పురిటి కోసం తీసికెళ్లారు. కొన్నాళ్ళకి అర్జెంటుగా రమ్మని అత్తవారివూరినించి ఉత్తరం వచ్చింది రామారావుకి. వెళ్ళాడు. గుడ్లనీళ్లు కుక్కుకుంటూ అత్తగారు చెప్పింది. సుశీల కనలేక కనలేక మరణించిన ఒక మగశిశువును యీ భూమ్మీద వదలి, మళ్లా ఆ శిశువును మటిలో కలిపిన 4, 5 రోజులకి చావు తప్పి కన్ను లొట్టోయి సంతసనయిం తరువాతస్పృహలోకివచ్చిందిఅని.

నీరసంగా ప్రక్కమీద పడుకున్న భార్య గదిలో కెళ్ళాడు సీతారామారావు. పచ్చటి భార్య శరీరం కొద్దిగా పాలిపోయి బాలింతరాలి సోయగంతో విపరీతమైన లావణ్యంతో మెరిసిపోతోంది రామారావు కళ్లకి. ఆమె వదనంపై శుష్కహాసం వెలిసింది భర్తని చూడగానే. సీతారామారావు మంచం పట్టెపై కూర్చుని భార్యని చూస్తూ వూరుకున్నాడు ఏం మాటాడాలో తెలీక.

ఆమె అతని అరచేతిని తన దోసిలిలోకి తీసికొని "అవాళ మిమ్మల్ని అలా మాటల్లో పెట్టి వేళాకోళం ఆడిఉండకపోతే పిల్లి పిచికను తినేసేవుండదు. మన పిల్లాడూ మనకి దక్కేవాడు" అంది ముఖం ప్రక్కగా త్రిప్పుకొని. 'దానికీ దీనికీ సంబంధమేమిటిపోనిద్దూ' అన్నాడు రామారావు పైకిమాత్రం లోపల భార్యచెప్పింది నిజమేమోనని ఆలోచిస్తూ.

"నా వేళాకోళాలవల్లే మన పిల్లాడు దక్కలేదు మనకి. ఆ పిచికలు శపించాయి" అంది సుశీల మళ్ళా.

మళ్లా అప్పటినించి ఇప్పటివరకు సుశీల, సీతారామారావుతో వేళాకోళంగా మాట్లాడలేదు.

సామ, దాన, భేద, దండోపాయాలవల్ల సీతారామారావుకి కానిపని పిచ్చుక శాపంతో ఫలించిందా? ★